# ఆత్మహత్య మహాపాతకం కాదు, కాని---

ప్రపంచంలో ఏయే పనులనైతే మనం చేయకూడదని పెద్దలు శాశించారో ఆ పనులనే కొన్ని కొన్ని ప్రత్యేక సందర్భాల్లో (అవసరాన్ని బట్టి అన్నిసందర్భాలనూ ప్రత్యేక సందర్భాలే అని దాటుకుపోవచ్చును!) మనం చేయవచ్చుననే ధీమానూ, ధైర్యాన్నీ కూడా మనలో కలిగించారు, ఆ పెద్దలే—

అబద్ధమాడకూడదని శాశించిన పెద్దలే కొన్ని కొన్ని సందర్భాలలో-వారి జాతులవద్ద, వైవాహికాల్లోనూ, ప్రాణవిత్తమానభంగ సమయాల్లోనూ (ఈ ఆఖరు పరిస్థితిని అన్ని విధాలా ఉపయోగించుకోవచ్చును, పిడుక్కీ, బియ్యానికీకూడా!) నిస్సంకోచంగా అబద్ధం ఆడవచ్చునని తెలియపరిచి వున్నారు ఇలాగే ఇతర విషయాల్లోకూడా—

వ్యభిచరించడం మహాపాపమని మనకు తెలుసును. కాని—

పెళ్ళాం చచ్చిపోయిన పెద్దమనిషి అవసరార్థం వ్యభిచారానికి దిగడానికి లైసెన్సు పొందివున్నాడు - అతడికోసం ప్రత్యేకం సానికులం కలిసింది.

పోతే—

వంశం నిలుపుకోవడం కోసం భర్తకాని వాడితో వ్యభిచరించవచ్చునని మహాభారతం ఢంకా బజాయించి చెబుతూంది—

అటువంటి పరిస్థితి - అంటే, లేకుండా-నిష్కారణంగా వ్యభిచరించేవాళ్ళలో కూడా కొంతమంది క్షమార్హులేననీ, అటువంటి వారికి ఏ పాపం చుట్టుకోదనీ కుంతీదేవి, అంజనీదేవి తమ జీవితాలతో చాటి చెబుతున్నారు.

ఎక్కడికి ఈ నీతుల జాపితా? వీటికి అంతేమిటి? వీటిని ఎన్నో తయారుచేసి వుంచారు. వీటన్నిటినీ అతిక్రమించి, ప్రవర్తించడానికి తగిన పరిస్థితులనూ, అవకాశాలనూ కూడా వెంటనే సిద్ధంచేసివుంచారు.

ఫలితం—

కథా నిలయం
3716

నీతులు నీతులలాగనే వుండిపోయినాయి, నిర్వచనాలు హెచ్చిపోయినాయి-అన్ని కాలాలలోనూ, అన్ని సందర్భాలలోనూ అందరూ, అన్ని శాసనాలనూ అతిక్రమిస్తూనే వున్నారు; ఈ అతిక్రమణ చర్యలకు ప్రత్యేక కారణాలు సూచిస్తూ, తాము ప్రత్యేకంగా క్షమార్హులమే నని అంటూ, దాటుకుపోతూనే వున్నారు. పురాణకాలంనాడు నిర్మితమైన శాసనాలమాట అటుంచి, ఈరోజున నేటిపరిస్థితులకు అనుగుణ్యమైన ఒక కొత్తచట్టం వొకటి ఏదేశంలోనైనా వెలువడటం చాలు, దాన్ని ఏవిధంగా అతిక్రమించి దాటుకుపోగలం అని చూచేవారే ఎక్కువమందిగాని దానిలోని పరమార్థానికి కట్టుబడివుందామనీ ఒక్కడూ ప్రయత్నించడు—

దీనినిబట్టిచూస్తే మానవతత్వానికి ఈ నీతి నియమాలూ, అడ్డు పరతులూ, సహింపగానివనీ, అవశ్యం అతిక్రమింపదగినవనీ తెలియవస్తుంది. నిర్భేదంగా అందరూ అన్నినియమాలనూ అతిక్రమించేవారే-పెద్దా, చిన్నా; పెద్దమనిషీ, పాపరూకూడా. అందుకే కాబోలు 'చట్టాలన్నీ అతిక్రమింపబడటంకోసం తయారుకాబడినవే' అన్నాడు ఒకపండితుడు!

ఆత్మహత్య మహాపాతకమన్నారు పెద్దలు. ఈనాటి ప్రభుత్వాలు కూడా 'Every manis for the State' ప్రతిమనిషీకూడా ప్రభుత్వవ్యవస్థకోరకే ఉద్దేశింపబడినాడు అంటున్నాయి. అంటే ప్రభుత్వానికి ప్రతివ్యక్తితోనూ అవసరంవుంది కాబట్టి, అతడు తనప్రాణాలను తీసివేసుకోడానికి స్వేచ్ఛగలవాడుకాడని భావం.

కాని, దీనికి ప్రతిగా ప్రభుత్వంకూడా ప్రతివ్యక్తికీ అవసరమైనదానిలా, అంటే ఉపయోగకారిగా వుంటుందా? అని కొన్నికొన్ని సందర్భాలలో అడ్డుప్రశ్న వేయవలసి వుంటుంది.

ప్రతివ్యక్తికీ, అతడి అవసరాన్నిబట్టి అన్నిసౌకర్యాలూ అమరుస్తాం అనే కమ్యూనిస్టు నినాదాలను అటుంచి, ఇతర ప్రభుత్వాలనుగురించి చర్చిస్తే ప్రతిమనిషీకూడా ప్రభుత్వవ్యవస్థకొరకే ఉద్దేశింపబడినాడు అనేదాన్ని చూలాగ్గా కొట్టి పారవేయవచ్చు.

అమెరికన్ నావెలిస్టు అప్టన్ సింక్లెయిర్ అన్నమాట లివి. అతడి స్వస్థలం అమెరికాలోని పాసడెనా నగరం. ఆవూరికి మధ్యగా ఒక అందమైన నది ప్రవహిస్తూంది. దానిమీద మరీ అందమైన ఒక బ్రిడ్జి. ఆవంతెన మీంచి సాయంకాలంవేళప్పుడు భాగ్యవంతులైన స్త్రీ పురుషులు వేలకొద్దీ తమకార్లలో విహారానికి వెడుతూంటారు. ఆ వంతెనమీదనుంచే ఒకసంవత్సరం-ఆమధ్య ధరలమాంద్యం - 'డిప్రెషన్' - రోజుల్లో 80 మంది నిరుద్యోగులు అమాంతంగా క్రిందకుదూకి తమ ప్రాణాలను నదీగర్భానికి అర్పించారు—

ఒక్కసంవత్సరంలో ఒకేవొక ఆ బ్రిడ్జి 80 మంది అభాగ్యులకు తమ కష్టాలనుండి విముక్తిని కలిగించింది.

ఇదిచూసి, పేపర్లలో పెద్ద కల్లోలం చెలరేగిసాక మ్యునిసిపల్ వారు ఆ బ్రిడ్జికి అటూ యిటూ మనిషి పడడానికి వీలులేనట్టుగా ఇనపతీగలు కట్టేరు.

ఆ పరిస్థితులలోనే అప్టన్ సింక్లెయిర్ పై వాక్యాలనూ అంటూ ఇంకా ఇలా అన్నాడు- 'ఆత్మహత్య చేసుకోవడం తప్పు' అనీ, ఇది ఆత్మహత్య చేసుకునేవాడి మానసిక దౌర్బల్యాన్ని సూచిస్తుందనీ నేను ఒప్పుకుంటాను, పిడుక్కీ, బియ్యానికీ ఆత్మహత్య చేసుకోకూడనిమాట నిజమే. కాని, ఏ మానవుడైనా ఆత్మహత్య పర్యంతం వెళ్ళడానికి ఒకేవొక ముఖ్యకారణం వుంటుంది-అది ఆర్థిక క్షీణత-ఇతర కారణాలవల్ల కలిగే ఆత్మహత్య ఉద్దేశాన్ని నిరోధించడానికి అవకాశాలనేకం వున్నాయి. కాని, ఆర్థికంగా మనిషి తల క్రిందైతే వాడికి విమోచన ప్రభుత్వమేనా కల్పించాలి లేకపోతే ఆత్మహత్యేనా...'

నిజానికి, ఆత్మహత్యకు పూనుకోవడంవంటి మనోదౌర్బల్యం మరొకటి వుండబోదు.

మొగుడు కొడితే ఆడది నూతికి దౌడుతీస్తుంది.

తను ప్రేమించిన స్త్రీ తనను నిరసనచేస్తే యువకుడు విషం పాత్ర నోటిముందర పెట్టుకుంటాడు.

కొంతమంది ఏవో దీర్ఘ వ్యాధులతో బాధపడుతూ, అవి ఎంతకూ కుదరక తమకూ, ఇతరులకూ దుర్భరమైన ఈ జీవితాన్ని కొనసాగించే కంటే అరనిముషంలో బలవంతంగా ప్రాణాలు తీసుకోవడం మంచిదని నిశ్చయించుకుంటారు.

కొంతమంది ఆర్థిక క్లిష్టపరిస్థితులలో చిక్కుకుని, బయట పడటానికి ఏ గత్యంతరం కానక తమ ప్రాణాలను తాము తీసుకుని విముక్తి పొంద బోతారు.

కొంతమంది కేవలం ఇతరులను బెదరించడానికీ, రగడాయించడానికీ ఆత్మహత్య చేసుకుంటామంటారు.

ఇంకా ఇలాంటి పరిస్థితులు అనేకం వుంటాయి-ఒక వ్యక్తిని ఆత్మ హత్యకు పురికొల్పేవి.

ఇలాంటి విషయాల లన్నిట్లోనూ ఆత్మహత్యకు దిగేముందు బాగా నిదానించి, ఆలోచించడం అవసరం. బుద్ధి పుట్టగానే నూతికీ, ఏటికీ, నల్లమందు కొట్టుకీ, నూనె గానుగకు, పరుగెత్తకూడదు.

బాగా ఆలోచించి చూసినపిమ్మట ఇంకొక్క అరనిముషంకూడా ప్రాణాలతో వుండటం దుర్భరం అని మీకు తోస్తేనే, మీరు మీ చేతులతో మీ ప్రాణాలను తీసుకుందుకు సిద్ధపడండి.

ఏమైనా, ఎలాగైనా, పిడుక్కీ, బియ్యానికీ మాత్రం మీరు ఆత్మ హత్యకు దిగకండి. అది నిజంగా మహాపాతకమే!

మీరు దమ్మిడీకి కూడా ఠికాణాలేని వారైతే,

ఏ పనిచేసైనా సరే-ఏ వెధవపని చేసైనా సరే-గుప్పెడు మెతుకులు సంపాయించుకోలేక పోతేనూ,

మీకు సహాయం చెయ్యడానికి ఈ వెధవాకూడా పూనుకోటంలేదనీ, పూనుకోదనీ తోస్తేనూ,

మీ ప్రాణమేనా తీసుకోవాలి లేకపోతే ఎదటివాడి ప్రాణమేనా తీయాలి అనే గండగత్తెర పరిస్థితి వస్తేనూ,

మీకు రోగం ఇక ఎన్నటికీ తిన్నబడదనీ, ఇప్పుడువుంటే పరిస్థితులలో మీరు బ్రతికి వుండటం మీకూ, మిమ్మల్ని అంటిపెట్టుకున్నవారికీ దుర్భరమని తోస్తేనూ—

మీవల్ల లోకానికీ, లోకంవల్ల మీకూ అణుమాత్రమైనా లాభంగాని, సుఖంగాని లేదనీ, వుండబోదనీ ఘంటాపథంగా ఋజువైతేనూ

పై పరిస్థితులు నిజంగా మీరు అనుకున్నంత క్లిష్టంగానూ వుంటే, వున్నాయని మీరు ఋజువు చేయగలిగితే-

ఓ నిర్భాగ్యజీవీ! ఇక మీరు ప్రపంచంనుంచి వెళ్ళిపోవచ్చును-అటువంటి పరిస్థితులలో మిమ్మల్ని ఆగమని చెప్పడం నిజంగా మహాపాతకమే!

ఇంక అంతమట్టుకు వచ్చాక మీరు అవలంబించవలసిన పద్ధతులు-

కత్తులతో నరుక్కోకండి-కొన్ని కత్తులు సరిగ్గా తెగవు-

త్రాడుతో ఉరిపోసుకోకండి-చాలాసేపు కొట్లాడితేతప్ప ఈవిధంగా చావు సునాయాసంగా లభించదు.

నూనె, నల్లమందు, ఇలాంటి సాధనాల జోలికి పోకండి. అవి మీ కష్టాలను సునాయాసంగా పోగొట్టవు.

నూతిలో పడకండి-ఒక్కొక్కప్పుడు చావరు సరిగదా గాయాలు అవుతాయి ఒళ్ళంతా.

సునాయాసంగా ప్రాణంతీయలేని ఏవిధానాన్నీ అవలంబించకండి.

పిస్తోలుతో ధామ్మనిపించండి.

లేకపోతే ఎత్తయిన కొండమీంచి కిందకు దూకండి.

లేకపోతే క్షణంలో ప్రాణాలను తీసే రసవిషాదులను వేటినో ఉపయోగించండి.

చావు తప్పనిసరి అయితే సుఖంగా, వొళ్ళు అలవకండా హాయిమనడం ఉత్తమం.